**224**
**(TS)**

C

Total No. of Questions - 21

Total No. of Printed Pages - 2

Regd. No. | | | | | | | | | | |

**Part - III**

**CHEMISTRY, Paper - II**

**(Telugu Version)**

***Time : 3 hours*** ***Max. Marks : 60***

**గమనిక :** ఈ క్రింది సూచనలను జాగ్రత్తగా చదవండి.

1) సెక్షన్ 'A' లోని **అన్ని** ప్రశ్నలకు, సెక్షన్ 'B' లోని ఎనిమిది ప్రశ్నలలో **ఆరు** ప్రశ్నలకు మరియు సెక్షన్ 'C' లోని మూడు ప్రశ్నలలో **రెండు** ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

2) సెక్షన్ 'A' లోని క్రమసంఖ్య 1 నుండి 10 వరకు గల ప్రశ్నలు **"అతిస్వల్ప"** సమాధాన తరహావి. ఒక్కొక్క ప్రశ్నకు **రెండు** మార్కులు. ప్రతి సమాధానము 2 లేదా 3 వాక్యములకు పరిమితము. ఈ ప్రశ్నలన్నింటిని తప్పనిసరిగా ఒకే చోట అదే వరుసలో సమాధానములు వ్రాయాలి.

3) సెక్షన్ 'B' లోని క్రమసంఖ్య 11 నుండి 18 వరకు గల ప్రశ్నలు "స్వల్ప" సమాధాన తరహావి. ఒక్కొక్క ప్రశ్నకు **నాలుగు** మార్కులు. ప్రతి సమాధానము 75 పదాలకు పరిమితము.

4) సెక్షన్ 'C' లోని క్రమసంఖ్య 19 నుండి 21 వరకు గల ప్రశ్నలు "దీర్ఘ" సమాధాన తరహావి. ఒక్కొక్క ప్రశ్నకు **ఎనిమిది** మార్కులు. ప్రతి సమాధానము 300 పదాలకు పరిమితము.

5) సెక్షన్ 'B' మరియు 'C' ప్రశ్నలకు అవసరమైన చోట్ల భాగాలు గుర్తించి పటాలను గీయాలి.

## సెక్షన్ - A

$10 \times 2 = 20$

**సూచన :** ఈ క్రింది **అన్ని** ప్రశ్నలకు సమాధానాలు వ్రాయవలెను.

1. ఐసోటోనిక్ ద్రావణాలు అంటే ఏమిటి? ఉదాహరణ ఇవ్వండి?

2. ఒక చర్య అర్ధాయువు 10 నిమిషాలు, ప్రథమ క్రమాంక చర్య రేటు స్థిరాంకాన్ని లెక్కించండి.

3. అల్యూమినియం లోహ నిష్కర్షణలో క్రయొలైట్ పాత్ర ఏమిటి?

4. $XeO_3$ యొక్క ఆకృతిని తెలిపి పటాన్ని గీయండి.

5. $NH_3$ కంటే $PH_3$ కి తక్కువ బాష్పీభవన స్థానము ఉంటుంది ఎందుకు?

6. జల $Cu^{2+}$ అయాన్‌లు నీలి రంగులో ఉంటాయి కాని జల $Zn^{2+}$ అయాన్‌లు రంగు లేనివి ఎందుకు?

7. రబ్బర్ వల్కనైజేషన్ అంటే ఏమిటి?

8. $PHBV$ అంటే ఏమిటి? అది మానవుడికి ఎలా ఉపయోగపడుతుంది?

9. నైట్రోబెంజీన్ నుండి ఎనిలిన్‌ను తయారుచేయుటను తెల్పండి?

10. కార్బైల్‌ఎమీన్ చర్యను వ్రాయండి?

## సెక్షన్ - B $6 \times 4 = 24$

**సూచన :** ఈ క్రింది వానిలో **ఆరు** ప్రశ్నలకు సమాధానం వ్రాయుము.

11. రౌల్ట్ నియమాన్ని నిర్వచించండి? బాష్పపీడనాన్ని 80% కు తగ్గించడానికి 114 గ్రాంల ఆక్టేన్‌లో కరిగించవలసిన అబాష్పశీల ద్రావితం (మోలార్ ద్రవ్యరాశి 40 gr/mole$^{-1}$) ద్రవ్యరాశిని గణించండి?

12. బ్రాగ్ సమీకరణాన్ని ఉత్పాదించండి?

13. ఎమల్షన్స్ అంటే ఏమిటి? వీటిని ఎలా వర్గీకరిస్తారు. ఒక్కొక్క ఉదాహరణ ఇవ్వండి?

14. భస్మీకరణము - భర్జనము లను నిర్వచించి ఒక్కొక్క ఉదాహరణ ఇవ్వండి?

15. క్రింది సమన్వయ సమ్మేళనాల IUPAC పేర్లు వ్రాయండి.

    a) $\left[Co(NH_3)_6\right]Cl_3$    b) $K_3\left[Fe(CN)_6\right]$

    c) $K_2\left[Pd(Cl)_4\right]$    d) $\left[Ni(Co)_4\right]$

16. a) ప్రోటీన్‌ల స్వభావ వికలత (డినాచురేషన్) అనగానేమి?

    b) ఆవశ్యక ఎమినో ఆమ్లం అనగానేమి? ఒక ఉదాహరణ ఇవ్వండి?

17. (a) కృత్రిమ తీపి కారకాలు (b) నిల్వ ఉంచే ఆహార పదార్థాల పరిరక్షకాలు అంటే ఏమిటి? ఒక్కొక్క ఉదాహరణ వ్రాయండి.

18. $SN^1$ మరియు $SN^2$ చర్యలను వివరించండి?

## సెక్షన్ - C $2 \times 8 = 16$

**సూచన :** ఈ క్రింది వానిలో **ఏవేని రెండు** ప్రశ్నలకు సమాధానం వ్రాయుము.

19. a) కోల్‌రాష్ అయాన్‌ల స్వతంత్రీయ అభిగమనాల నియమము తెలిపి, అనువర్తనాలు వ్రాయండి.

    b) ద్వి అణుత చర్యల రేటులకు సంబంధించి అభిఘాత సిద్ధాంతంలోని ముఖ్యాంశాలను వర్ణించండి.

20. a) డీకన్స్ పద్ధతిలో క్లోరిన్‌ను ఎలా తయారుచేస్తారు. ఈ క్రింది వాటితో అది ఎలా చర్య జరుపుతుంది.

    i) చల్లని విలీన $NaOH$

    ii) వేడి గాఢ $NaOH$

    b) స్పర్శా పద్ధతిలో సల్ఫ్యూరికామ్లాన్ని తయారు చేయుటకు రసాయన సమీకరణాలను తెల్పండి?

21. ఈ క్రింది చర్యలను వివరించండి.

    a) విలియంసన్ సంశ్లేషణ

    b) కోల్బె చర్య

    c) హెల్-వోలార్డ్ - జెలెన్‌స్కీ (HVZ) చర్య

    d) ఆల్డాల్ సంఘనన చర్య